శాశ్వత భవనం ఎప్పుడు?

- ప్రైవేటు అపార్ట్‌మెంట్ షెట్టర్‌లో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం
- కార్పొరేట్ తరహా నిర్మాణాన్ని పరిగనలోకి తీసుకోని అధికారులు
- ప్రజలకు తప్పని తిప్పలు

సంపన్న వర్గాలకు కేరాఫ్‌గా నిలుస్తోంది కూకట్‌పల్లి ప్రాంతం. కానీ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి మాత్రం మూడు దశాబ్దాలుగా పక్కా భవన నిర్మాణం కలగానే మారింది. ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్‌లో కోర్ ప్రాంతంగా ఉన్న కూకట్‌పల్లిపై స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ సీతకన్ను వేస్తోందన్న ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి.



ప్రైవేటు అపార్ట్‌మెంట్‌లో కొనసాగుతున్న కూకట్‌పల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): రాజకీయ, వ్యాపార, సినీ వర్గాలకు చెందినవారు జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ తర్వాత తదుపరి కూకట్‌పల్లి ప్రాంతాన్నే ఎంచుకుంటుండడం గమనార్హం. కానీ ఆ మేరకు ఆయా వర్గాలు ఆశించిన స్థాయిలో ఆస్తులు కొనుగోలు సమయంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం దృష్టి సారించడం లేదు.

నేటికీ శాశ్వత భవనం లేదు

కూకట్‌పల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని 1994లో సుమిత్రానగర్‌లో ప్రైవేటు భవనంలో తాత్కాలికంగా ఏర్పాటు చేశారు. తర్వాత 2007 నుంచి మూసాపేట్ గూడ్‌షెడ్ రోడ్డులోని ఓ ప్రైవేటు అపార్ట్ మెంట్‌లోనే కొనసాగిస్తున్నారు. డిసెంబర్ 31న హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల్లో సీఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ) కింద కార్పొరేట్ తరహాలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు నిర్మిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఇందులో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో కుత్బుల్లాపూర్, మేడ్చల్, ఉప్పల్ కార్యాలయాలకు శాశ్వత భవనాలను నిర్మిస్తామని చెప్పినప్పటికీ కూకట్‌పల్లికి మరోసారి నిరాశ ఎదురైందని చెపొచ్చు. దీంతో ఇప్పట్లో పక్కా భవనం లేనట్టేనా అన్న సందేహం నెలకొంది.

రోజూ 200 నుంచి 300 మంది

నిత్యం 60 నుంచి 70 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ అవుతుండా.. రోజూ 200 నుంచి 300 మంది వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వస్తుంటారు. ప్రస్తుతం అపార్ట్‌మెంట్ సెల్లార్‌లో అరొకర వసతుల మధ్య సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం కొనసాగుతోంది. కొంత మేర బైక్‌లు పార్కింగ్ చేసుకోవడానికి ఇబ్బంది లేకున్నా.. కార్లను నిలిపే పరిస్థితి కన్పించడం లేదు. ఎగువ మధ్య తరగతి, సంపన్న వర్గాలకు చెందిన వారు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి రావాలంటే ఇబ్బంది పడుతున్నారు. పార్కింగ్ సమస్య అలా ఉంచితే.. కనీసం వెయిటింగ్ కూడా హాల్ లేదు. దీంతో గుంపులు, గుంపులు అటూ ఇటూ తిరుగుతూ ఉండడంతో కొత్తగా కార్యాలయానికి వచ్చే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న కూకట్‌పల్లి ప్రాంతంలో నయా సౌకర్యాలతో శాశ్వత భవనం నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎంపీ ఈటల రాజేందర్‌తో పాటు ప్రస్తుత ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్‌రెడ్డి గతంలో మల్కాజిగిరి ఎంపీగా చేసిన ప్రాంతంలోనే కూకట్‌పల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వస్తుంది. పార్టీలు వేరైనా ఇక్కడి ప్రజా అవసరాల నిమిత్తం ప్రభుత్వం పక్కా భవన నిర్మాణం కోసం చొరవ తీసుకోవాల్సిన అవసరం ఉంది.

పక్కా భవనం అవసరమే..

కూకట్‌పల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి ప్రభుత్వం పక్కా భవనం నిర్మిస్తే బాగుంటుంది. ఈ ప్రాంతంలో హౌసింగ్‌బోర్డు, ప్రభుత్వ స్థలాలను పరిశీలించాలి. ప్రభుత్వ నిధులు లేదా సీఎస్ఆర్ కింద కొత్త కార్యాలయం నిర్మిస్తే సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది. ఈ ప్రాంతంలో నివాసాలు, కమర్షియల్‌గా వృద్ధి చెందుతున్న విషయాన్ని సర్కారు పరిగణలోకి తీసుకుంటే బాగుంటుంది. ప్రస్తుతం ప్రైవేటు అపార్ట్‌మెంట్ షెట్టర్‌లో కొనసాగుతున్న దానికి ప్రభుత్వం పక్కా భవనం నిర్మిచాల్సిన అవసరం ఉంది.

- కోమటిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, సబ్ రిజిస్ట్రార్, కూకట్‌పల్లి

న్యూ ఇయర్ శుభాకాంక్షలు



అల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ నేత సుంకన్న సీఎం రేవంత్ రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కూకట్‌పల్లి కాంగ్రెస్ నేత సత్యం శ్రీ రంగం కూడా ఉన్నారు.
- అల్లాపూర్, జనవరి 2(ఆంధ్రజ్యోతి)



మూసాపేట్ సర్కిల్ డీసీ వంశీకృష్ణకు గురువారం యూసీడీ ప్రాజెక్టు ఆఫీసర్ ఇంద్రసేన ఆధ్వర్యంలో ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు. కమ్యూనిటీ ఆర్గనైజర్లు కె.మురళి, సురేష్, ప్రసాద్, ఇందిర ఉన్నారు.
- కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 2(ఆంధ్రజ్యోతి)



ఎమ్మెల్యే కృష్ణారావుకు శుభాకాంక్షలు చెబుతున్న అల్లాపూర్ కార్పొరేటర్ సబీహా, మైనార్టీ నాయకుడు గౌసుద్దీన్
- హైదర్‌నగర్, జనవరి 2(ఆంధ్రజ్యోతి)



కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ మహిళా ప్రతినిధులు ఎడ్ల కవిత, సురేఖ, సంధ్య, మహాలక్ష్మి, సత్యనారాయణ, తదితరులు **- బాలానగర్, జనవరి 2(ఆంధ్రజ్యోతి)**



చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెబుతున్న మేడ్చల్ జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి బొల్లేపల్లి సీతారామరాజు
- హైదర్‌నగర్, జనవరి 2(ఆంధ్రజ్యోతి)

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న కృష్ణమూర్తిశర్మ, అధ్యక్షుడు నర్సింగరావు

కూకట్‌పల్లి, జనవరి, 2 (ఆంధ్రజ్యోతి): హరిహరసేవా సమితి 2025 క్యాలెండర్‌ను గురువారం సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు తూండ్ల కృష్ణమూర్తి శర్మ, అధ్యక్షుడు మర్రు నర్సింగరావు ఆవిష్కరించారు. 25 ఏళ్లుగా పేదలకు హరిహర సేవా సమితి ద్వారా సేవ చేస్తున్నమని వారు తెలిపారు. కార్యక్రమంలో హరిహర సేవాసమితి ప్రధాన కార్యదర్శి దొంతినేని వెంగల్‌రావు, ఆర్థిక కార్యదర్శి తూండ్ల వెంకటరమణ శర్మ, కార్యదర్శి దండే ప్రభు, వశిష్ఠ పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం



నందమూరి సుహాసిని అక్క యువసేన ఆధ్వర్యంలో నూతన సంవత్సరం పురస్కరించుకొని సేవా దృక్పథానికి శ్రీకారం చుట్టినట్లు అధ్యక్షులు హరి సురేష్ బాబు తెలిపారు. కూకట్‌పల్లిలో నివాసం ఉంటున్న మహేష్ అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులతో ఉన్నట్లు తెలుసుకొని అతనికి రూ.38,500 ఇచ్చామన్నారు.
- కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 2 (ఆంధ్రజ్యోతి)

ఆటో గూడ్స్ డ్రైవర్స్ యూనియన్ కమిటీ ఎన్నిక




ఎన్నికైన యూనియన్ కమిటీలతో బాలింగ్ గౌతమ్‌గౌడ్

మియాపూర్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి ఆటో గూడ్స్ డ్రైవర్స్ యూనియన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. శేరిలింగంపల్లిలో ఉన్న ప్రతి ఆటో స్టాండ్‌కి నూతన అధ్యక్షులను ఎన్నుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హఫీజ్‌పేట డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బాలింగ్ గౌతమ్ గౌడ్ హాజరై నూతన కమిటీలకు శుభాకాంక్షలు తెలిపారు. అందరూ కలిసి కట్టుగా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, తమ సహాయసహకారాలు ఎప్పుడు ఉంటాయన్నారు. కమిటీ అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు.

వైభవంగా ధనుర్మాస పూజలు

భెల్‌కాలనీ, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): ధనుర్మాసం సందర్భంగా నెలరోజుల పాటు నిర్వహించే ధనుర్మాస తిరుప్పావై పూజలు భెల్ టౌన్‌షిప్‌లోని వేంకటేశ్వరస్వామి దేవాలయం, మురళీకృష్ణ ఆలయం, లక్ష్మీనరసింహస్వామి ఆలయం, ఎంఐజీ రామాలయంలో వైభవంగా జరుగుతున్నాయి. భెల్ ఎంఐజీ కాలనీలోని రామాలయంలో శ్రీగోదా శ్రీకృష్ణుల ఆరాధన, తిరుప్పావై తదితర విశేష పూజలను నిర్వహించా రు. గోదాదేవి అమ్మవారికి గాజులతో అలంకరించి పూజలు చేశారు. గోదాదేవి ఆలయంలో అమ్మవారికి పంచామృతాభిషేకం, అర్చనలు, అభిషేకాలు జరుగుతున్నాయి.



కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 2(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో కిలో కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. టమోట రూ.11, వంకాయ రూ.23, బెండకాయ రూ.35, పచ్చి మిర్చి రూ.45, బజ్జి మిర్చి రూ.23, కాకరకాయ రూ.35, బీరకాయ రూ.38, క్యాబేజీ రూ.13, బీన్స్ రూ.45, క్యారెట్ రూ.35, గోబి పువ్వు రూ.25, దొండకాయ రూ.45, చిక్కుడు కాయ రూ.40, గోరు చిక్కుడు రూ.28, బీట్‌రూట్ రూ.35, క్యాప్సికం రూ.47, ఆలుగడ్డ రూ.26, కీర రూ.15, దోసకాయ రూ.23, సొరకాయ రూ.20, పొట్లకాయ రూ.18, కంద రూ.60, ఉల్లిపొరక రూ.45, ఉల్లిగడ్డ రూ.39, మామిడి కాయ రూ.15-20, అరటికాయ రూ.8-9, చామగడ్డ రూ.40, ముల్లంగి రూ.4-5, చిలగడ దుంప రూ.28, గుమ్మడికాయ రూ.30, నిమ్మకాయలు రూ.30-40, మునగ కాయలు రూ.10-12, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.40, ఎండు మిర్చి రూ.220, అల్లం రూ.100, వెల్లుల్లి రూ.360, చింతపండు రూ.140, పండు మిర్చి రూ.80, ఉసిరి రూ.45, కరివేపాకు రూ.100, పర్వల్ రూ.55, పల్లికాయ రూ.60, లోబా రూ.30, ఆ కాకరకాయ రూ.60. పైన పేర్కొన్న ధరలు శుక్రవారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ నేతల పాదయాత్ర



పాదయాత్ర చేస్తున్న బండి రమేశ్, కాంగ్రెస్ కార్యకర్తలు

అల్లాపూర్, జనవరి 2(ఆంధ్రజ్యోతి): స్థానిక సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కూకట్‌పల్లిలోని పలు ప్రాంతాల్లో గురువారం పాదయాత్ర నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో మొదట మూసాపేట చౌరస్తా నుంచి హౌసింగ్ బోర్డు రోడ్డు వరకు పాదయాత్ర చేయగా, జేఎన్‌టీయూ రోడ్డులో ట్రాఫిక్ సమస్య, రోడ్ల ఆక్రమణల కారణంగా ఉదయం సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ జాం, దోమల బెడద వంటి సమస్యలపై స్థానికులు ఫిర్యాదు చేశారు. ఆయా సమస్యలపై బండి రమేశ్ జీహెచ్ఎంసీ జెడ్‌సీ అపూర్వ చౌహాన్‌కు వినతి పత్రం సమర్పించారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్, బ్లాక్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షుడు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, మైనారిటీ, ఎస్సీ సెల్, బీసీ సెల్ నాయకులు పాల్గొన్నారు.

'రోడ్ల విస్తరణ, ఆక్రమణల తొలగింపునకు చర్యలు తీసుకోవాలి'

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 2(ఆంధ్రజ్యోతి): నిత్యం రద్దీగా ఉండే రోడ్లను విస్తరించాలని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. గురువారం మూసాపేట్ నుంచి ఆంజనేయనగర్ చౌరస్తా వరకు స్థానిక నాయకులతో కలిసి ఆయన పాదయాత్ర చేశారు. ఉదయం, సాయంత్రం సమయంల్లో రద్దీని దృష్టిలో పెట్టుకొని రోడ్డు విస్తరణ చేయాలని జడ్సీ అపూర్వ చౌహన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అలాగే కేపీహెచ్‌బీ, జేఎన్‌టీయూ రోడ్లలో ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు.

'కళా శిల్క్స్' చేనేత, హస్తకళా ప్రదర్శనకు స్పందన



ఎగ్జిబిషన్‌లో బనారస్ శారీని పరిశీలిస్తున్న ప్రఖ్యాత మోడల్ సుధా జైన్

అల్లాపూర్, జనవరి 2(ఆంధ్రజ్యోతి): చేనత కార్మికులను ప్రోత్సహించే లక్ష్యంతో కళా శిల్క్స్ సంస్థ వివిధ ప్రాంతాల్లో చేనేత వస్త్ర, హస్తకళా ప్రదర్శనలు నిర్వహిస్తోందని సంస్థ ప్రతినిధి వికాస్ జైన్ తెలిపారు. తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే విధంగా పోచంపల్లి చీరలు, బెడ్ షీట్స్ వెస్ట్ బెంగా జాంధాన్ని శారీస్, రాజస్థానీ కోటా శారీస్, మంగళగిరి, ఉప్పాడ, చీరాల, వెంకటగిరి, ధర్మవరం చీరలు, కళంకారీ చేనేత డ్రెస్ మెటీరియల్, లక్నో చికన్ వర్క్, వన్ గ్రామ్ గోల్డ్ అభరణాలు, తిరోక్క్ వస్త్రాలు, యువత మెచ్చే విధంగా ప్రదర్శనలో అందుబాటులో ఉంచామని వికాస్ జైన్ తెలిపారు. మోతీనగర్ కో-ఆపరేటివ్ హౌజింగ్ సొసైటీ కమ్యూనిటీ హాల్లో నిత్యం ఈ ప్రదర్శన ఉదయం 11 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ఉండనున్న ఈ ప్రదర్శనను వీక్షించి దేశంలో వివధ ప్రాంతాల నుంచి వచ్చిన వస్త్రాలు, కళారూపాలను అందిపుచ్చుకోవాలని కోరారు. జనవరి 13 వరకు ప్రదర్శన ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

క్షేత్రస్థాయిలో చెరువుల లెక్కలు తేల్చేలా..

- సర్వే ఆఫ్ ఇండియా సహకారంతో సర్వే
- ఈదులకుంట ఎఫ్‌టీఎల్, విస్తీర్ణం గుర్తింపు



ఈదులకుంట వద్ద సర్వే చేస్తోన్న అధికారులు

హైదరాబాద్ సిటీ, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): చెరువుల వాస్తవ లెక్కల వెలికితీతపై హైడ్రా దృష్టి సారించింది. శేరిలింగంపల్లి మండలం ఖానామెట్‌లో ఉన్న ఈదులకుంట ను గురువారం సర్వే ఆఫ్ ఇండియా సహకారంతో సర్వే చేయించారు. ఖానామెట్-కూకట్‌పల్లి రెవెన్యూ గ్రామాల పరిధిలో ఉన్న చెరువు మాయమైందని స్థానికులు ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన హైడ్రా అధికారులు.. వివిధ విభాగాల వద్ద ఉన్న రికార్డులు, క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించారు. నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ఆర్ఎస్‌సీ)కు చెందిన హై రెజల్యూషన్ మ్యాప్‌ల ఆధారంగా కుంట ఎంత విస్తీర్ణంలో ఉండేదనేది నిర్ణయించారు. టోపోమ్యాప్ ఆధారంగా క్షేత్రస్థాయి సర్వే చేసిన సర్వే ఆఫ్ ఇండియా అధికారులు, విలేజ్ మ్యాపుల ఆధారంగా అక్కడ చెరువు ఉండేదని నిర్ధారించారు. పూర్తి నీటి నిల్వ సామర్థ్యం (ఎఫ్‌టీఎల్), విస్తీర్ణం గుర్తించారు. ఫిర్యాదుల నేపథ్యంలో భూమి తమదంటోన్న ఓ రియల్ ఎస్టేట్ సంస్థ, ఇతర వ్యక్తులతోపాటు ఫిర్యాదు చేసిన స్థానికులను కొన్నాళ్ల క్రితం హైడ్రా కార్యాలయానికి పిలిపించి చర్చించారు. సైబర్ సిటీ వద్ద ఉన్న వంతెన నిర్మాణంతో గతంలో తుమ్మడికుంట-ఈదులకుంట మధ్య ఉన్న వరద కాలువ మూసుకుపోయి చెరువులోకి వరద నీరు రావడం లేదు. దీంతో మట్టి పోసి కబ్జా చేస్తున్నారని స్థానికులు కమిషనర్‌కు తెలిపారు. ఈ నేపథ్యంలో నెల క్రితం చెరువును సందర్శించిన కమిషనర్ రంగనాథ్ ఆక్రమణలు జరుగుతున్న తీరును గుర్తించి ఎఫ్‌టీఎల్, విస్తీర్ణం నిర్ధారణకు ఆదేశాలు జారీ చేశారు.

నాలా పరిశీలన

కూకట్‌పల్లి, జనవరి 2(ఆంధ్రజ్యోతి): మూసాపేట్ డివిజన్ పరిధిలోని బబ్బుగూడ నాలాను స్థానిక నాయకులతో కలిసి మాజీ కార్పొరేటర్ తూమ్ శ్రవణ్‌కుమార్ గురువారం పరిశీలించారు. నాలా పూర్తిగా చెత్తాచెదారంతో నిండిపోయి దుర్వాసన వస్తోందని, దోమలు స్వైర విహారం చేస్తుండడంతో స్థానికులు ఇబ్బందులను ఆయన తెలుసుకున్నారు. మూసాపేట్ డివిజన్ పరిధిలో ఎక్కడి సమస్యలు అక్కడే నిలిచిపోయాయని ప్రజా సమస్యలు పాలకులు గాలికొదిలేశారని శ్రవణ్‌కుమార్ పేర్కొన్నారు. బబ్బుగూడ నాల సమస్యను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని స్థానికులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సీహెచ్ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి తిరుపతి, బబ్బుగూడ అధ్యక్షుడు బోడ శ్రీనివాస్, మాజిద్, సుందర్, శ్రవణ్, హరిబాబు పాల్గొన్నారు.

ఆర్‌వీ టూర్స్, ట్రావెల్స్ మెగా ఎక్స్‌పో ప్రారంభం



ట్రావెల్ ఎక్స్‌పోను లాంచ్ చేస్తున్న ఆర్‌వీ రమణ తదితరులు

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 2(ఆంధ్రజ్యోతి): ఆర్‌వీ టూర్స్ అండ్ ట్రావెల్స్ ద్వారా తక్కువ ధరకే జాతీయ, అంతర్జాతీయ టూర్స్ నిర్వహిస్తున్నట్టు ఆ సంస్థ ఎండీ ఆర్‌వీ రమణ తెలిపారు. ఈ మేరకు కూకట్‌పల్లిలోని ఆర్‌వీ టూర్స్ కార్యాలయంలో గురువారం మెగా ఎక్స్‌పోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 25 ఏళ్లుగా తెలుగు, కన్నడ ప్రజలకు టూర్స్ సేవలు అందిస్తున్నామన్నారు. 45 రోజుల పాటు మెగా మేళాలో లక్కీ డిప్ ద్వారా ఉచితంగా టూర్స్ అందిస్తామన్నారు. దేశీయ టూర్స్‌పై 10శాతం, విదేశీ టూర్స్‌పై 5శాతం రాయితీ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. కాశీ-అయోధ్య రూ.19,999, బ్యాంకాక్-పట్టాయ రూ.33,999కే ఫ్లైట్స్ టికెట్స్‌తో కలిపి ఇస్తున్నామన్నారు. బడ్జెట్‌లో సౌత్ ఇండియా ఫుడ్‌తో జాతీయ, అంతర్జాతీయ టూర్స్ అందిస్తున్నామని, విహార, తీర్థ యాత్రల కోసం చూస్తున్న వారు ఆర్‌వీ టూర్స్‌ను సంప్రదించాలని కోరారు.

ఆలయానికి 30కిలోల వెండి బిస్కెట్లు వితరణ



ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేతుల మీదుగా ఆలయానికి వెండి బిస్కెట్‌లను అందిస్తున్న దాతలు రాధాకృష్ణ, ఝాన్సీలక్ష్మి

హైదర్‌నగర్, జనవరి 2(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి శ్రీపట్టాభి సీతారామ చంద్ర స్వామి ఆలయంలో లక్ష్మీదేవికి ప్రధాన ద్వారం తలుపులకు వెండి తొడుగు దాతలు యలమంచిలి రాధాకృష్ణ, ఝాన్సీలక్ష్మి వెండి అందజేశారు. ఈమేరకు గురువారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమక్షంలో 30కిలోల వెండి బిస్కెట్లను స్వామివారి ఆలయానికి అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, మాధవరం రోజాదేవి, బాబురావు, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ నాయినేని చిన్న తులసీరాఆవుతో పాటు పలువురు కమిటీ సభ్యులు, ఆలయ పండితులు పాల్గొన్నారు.

సోలార్ ప్లాంట్లతో విద్యుత్ ఆదా

- ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



సోలార్‌ప్లాంట్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

గచ్చిబౌలి, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): గేటెడ్ కమ్యూనిటీలు, అపార్ట్‌మెంట్స్‌లో సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకోవాలని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. గచ్చిబౌలి డివిజన్ నల్లగండ్లలోని హేమసాయి లేక్ టవర్స్ అపార్ట్‌మెంట్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసి 116 కిలోవాట్ రూఫ్‌టాప్ సోలార్ పవర్ ప్లాంట్‌ని గురువారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి సహజసిద్ధమైన వనరులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, తరగతిపోతున్న వనరుల తరుణంలో సౌరశక్తిని వాడుకొని సద్వినిగం చేసుకుంటూ భావితరాలకు ఆదర్శంగా నిలవాలన్నారు. 116 కిలోవాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేసిన మొట్టమొదటి అపార్ట్‌మెంట్ ఇదేకావడంతో సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్ బాగుండాలని కాలుష్యం నివారించాలనే ఉద్దేశంతో తీసుకున్న ఈ నిర్ణయం ఇతర గేటెడ్ కమ్యూనిటీలకు స్ఫూర్తిదాయకమన్నారు. తెలంగాణ ప్రభుత్వం పునరుత్పాదక శక్తికి సంబంధించిన ఏ కార్యక్రమం అయినా ప్రోత్సహించడానికి రాష్ట్రాన్ని గ్రీన్ ఎనర్జీలో నంబర్‌వన్ చేసే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామన్నారు. ప్రస్తుతం ప్రపంచమంతా ఎలక్ట్రిక్ వాహన రంగంవైపు పరుగులు పెడుతోందన్నారు. భవిష్యత్ అంతా ఎలక్ట్రిక్ వాహనాలదేనన్నారు. ప్రతి గేటెడ్ కమ్యూనిటీలు, అపార్ట్‌మెంట్‌లో ఎలక్ట్రిక్ వెహికిల్ చార్జింగ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో మంత్రిప్రగడ సత్యనారాయణరావు, హేమసాయి లేక్‌వ్యూ టవర్స్ అసోసియేషన్ అధ్యక్షడు హరీష్ దామరాజు, ఉపాధ్యక్షుడు అరవింద్‌రెడ్డి, సెక్రటరీ శ్రీనివాస్, ట్రెజరర్ రాజన్‌బాబు, జాయింట్ సెక్రటరీ పరిమల్ సహు, అడిషనల్ సెక్రటరీ ప్రతాప్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



భరత్‌నగర్‌కాలనీలో హరిహరపుత్ర అయ్యప్ప దేవాలయంలో నిర్వహించిన పుష్పాభిషేకంలో పాల్గొన్న మూసాపేట్ మాజీ కార్పొరేటర్ శ్రవణ్‌కుమార్
- కూకట్‌పల్లి, జనవరి, 2(ఆంధ్రజ్యోతి)



నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటున్న జడ్జిలు, న్యాయవాదులు

సికింద్రాబాద్ కోర్టులో నూతన సంవత్సర వేడుకలు

అడ్డగుట్ట, జనవరి 2(ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ సివిల్ కోర్టులో గురువారం రాత్రి కేక్ కట్‌చేసి నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో సికింద్రాబాద్ సివిల్ కోర్టు మొదటి అదనపు చీఫ్ జడ్జి ఎ.వీరయ్య, ఫ్యామిలీ కోర్టు న్యాయమూర్తి సరిత, సికింద్రాబాద్ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వై.వసంత్‌కుమార్, కార్యదర్శి రమణ, ప్రధాన కార్యదర్శి సుశీలతో పాటు పలువురు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

నేతలకు నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువ


ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న అభిమానులు, పండితులు

మారేడుపల్లి, జనవరి 2(ఆంధ్రజ్యోతి): మారేడుపల్లిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను పలువురు కార్పొరేటర్లు, అధికారులు, పార్టీ నాయకులు, అభిమానులు, వివిధ బస్తీ కమిటీ సభ్యులు కలిసి శాలువాలు, పూలమాలలతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బేగంపేట, బన్సీలాల్‌పేట కార్పొరేటర్లు మహేశ్వరి, హేమలత, వాటర్ వర్క్స్ జీఎం హరిశంకర్, డీజీఎం వంశీ, బీఆర్ఎస్ నాయకులు హన్మంతారావు, వెంకటేషన్ రాజు, మహేష్, లక్ష్మీపతి, శ్రీహరి, శ్రీకాంత్‌రెడ్డి, మహేందర్ తదితరులు తలసానిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

● నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని బల్కంపేట దేవాలయ పండితులు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను ఆయన కార్యాలంలో కలిసి వేద మంత్రాలతో ఆశీర్వచనం చేశారు. ఆలయ చైర్మన్ సాయిబాబాగౌడ్ ఎమ్మెల్యేకు ప్రసాదాలు అందజేశారు.

● స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు..



నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మినిస్టర్ క్వార్టర్స్‌లో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన సనత్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ 'ఏ' బ్లాక్ అధ్యక్షుడు త్రికాల మనోజ్‌కుమార్ ముదిరాజ్.

- రాంగోపాల్‌పేట్ జనవరి 2 (ఆంధ్రజ్యోతి)

● ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు..



మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత కార్యకర్తలతో ఎమ్మెల్సీ కవితను ఆమె నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి జ్ఞాపికను అందజేశారు.

- చిలకలగూడ, జనవరి 2 (ఆంధ్రజ్యోతి)

● రైల్వే డిప్యూటీ సీఏఓకు..



దక్షిణమధ్యరైల్వే మజ్దూర్ యూనియన్ అకౌంట్స్ బ్రాంచి కార్యదర్శి చింతకుంట రామకృష్ణ కార్యవర్గ సభ్యులతో సికింద్రాబాద్ రైల్ నిలయంలో డిప్యూటీ సీఏఓ(జీ) దివాకర్‌ని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

- చిలకలగూడ, జనవరి 2 (ఆంధ్రజ్యోతి)

● క్యాలెండర్ ఆవిష్కరణ



పికెట్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంకీ రవీందర్, ముప్పిడి మధుకర్, శ్రీరామానంద్, సి.సంతోష్ యాదవ్, సాంసంగ్ రాజు, శ్యాంసుందర్‌రెడ్డి, నాగేష్ యాదవ్, టెంట్‌హౌస్ భాస్కర్, శేఖర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

- మారేడుపల్లి జనవరి 2(ఆంధ్రజ్యోతి)

● వారాసిగూడ గంగపుత్ర సంఘం క్యాలెండర్..



వారాసిగూడలో గంగపుత్ర సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ఎం.రాజలింగం, కార్యదర్శి వై.మల్లేష్, కోశాధికారి ఎం.గణేశ్, బీజేపీ మహంకాళి సికింద్రాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి, మాజీ కార్పొరేటర్ కంది నారాయణ, నాయకులు కొమరయ్య, గాలేష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

- బౌద్ధనగర్, జనవరి 2(ఆంధ్రజ్యోతి)

ఈ రోడ్డుపై ప్రయాణించేదెలా..?

● కంటోన్మెంట్ 6వ వార్డులో రోడ్డుపై గుంతలు, తేలిన కంకర

● ప్రమాదాల బారిన వాహనదారులు

● పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు


కంటోన్మెంట్ బోర్డు 6వ వార్డులోని ఓ పాఠశాల ఎదుట కంకర తేలిన రోడ్డు


సీతారాంపురం వెళ్లే రహదారిలో ఏర్పడిన గుంతలు, తెలిన కంకర

బోయిన్‌పల్లి, జనవరి 2(ఆంధ్రజ్యోతి): కంటోన్మెంట్ బోర్డు 6వ వార్డు పరిధిలోని వీఆర్ ఆస్పత్రి నుంచి సీఎంఆర్ పాఠశాల మీదుగా మర్రి రాంరెడ్డి కాలనీ వరకు ఉన్న రోడ్డు పూర్తిగా కంకరతేలి అధ్వాన్నంగా మారింది. రహదారి మొత్తం గోతులు, దుమ్ము, ధూళితో ప్రయాణికులు నరకయాతన అనుభవిస్తున్నారు. ఈ రోడ్డు దెబ్బతిని సంవత్సరాలు గడుస్తున్నా, స్థానికులు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా అధికారులు మరమ్మతులకు చొరవ చూపడంలేదు.

ఈ రహదారి గుండా నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తాయి. ఓల్డ్ బోయిన్‌పల్లి, మర్రి రాంరెడ్డికాలనీ, సీతారాంపురం, భవానీనగర్, సాయిబాబా కాలనీ ప్రజలు, సెయింట్ పీటర్‌స్కూల్, సాయి మోడల్ స్కూల్, వాణీ కాన్వెంట్ స్కూల్‌తో పాటు వివిధ పాఠశాలలకు వెళ్లేందుకు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వారికి ఈ రోడ్డే దిక్కు. ఈ రోడ్డుపై కంకర తేలడంతో అంబులెన్స్‌లు, ఆటోలు, స్కూల్ బస్సుల రాకపోకలకు ఇబ్బందులు తప్పడం లేదు. పిల్లలను స్కూళ్లకు తీసుకెళ్లే ద్విచక్రవాహనదారులు ప్రమాదాలబారిన పడుతున్నారు. స్థానిక నేతలు కొత్తరోడ్డు వేస్తామని హామీలు ఇస్తున్నారే తప్ప రోడ్డుకు మరమ్మతులు చేయడంలేదని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి నూతనా రోడ్డు వేసేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు, వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

శ్వాసకోశ సమస్యలతో..



ముందు వాహనం వెళ్తే వెనుకవెళ్లలేనంతగా దుమ్ములేస్తోంది. రహదారి గుంతల మయం అవడం, దుమ్ము, ధూళి వల్ల వాహనదారులు శ్వాసకోశ సమస్యలు, నడుము నొప్పులతో బాధపడుతున్నారు.

- పుష్పలత, స్థానికురాలు

ఈ ప్రాంతంలోని ఏ రోడ్డు చూసినా..



విద్యార్థులు పాఠశాలలకు, రోగులు ఆస్పత్రులకు వెళ్లేందకు ఇదేదారి. కానీ, ఈ రోడ్డు ధ్వంసమవ్వడంతో ప్రయాణం కష్టంగా మారింది. ఈ ప్రాంతంలోని ఏ రోడ్డు చూసినా కంకరతేలి, గుంతలుపడ్డాయి. కొన్ని ప్రాంతాల్లో ఇళ్లను కడిగిన నీటిని బయటకు వదలడంతో రోడ్లు చిన్న కుంటలను తలపిస్తున్నాయి. దీంతో పాదచారులు, వాహనదారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

- కె.దాస్, వ్యాయామ ఉపాధ్యాయుడు

ప్రధాని నేతృత్వంలో న్యూ ఖాదీ ఆఫ్ న్యూ ఇండియా నమూనా


చేతి వృత్తులలో శిక్షణ పూర్తిచేసుకున్న వారికి సర్టిఫికెట్లు, కిట్స్ అందజేస్తున్న కేవీఐసీ చైర్మన్ మనోజ్‌కుమార్

యూసుఫ్‌గూడ, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో న్యూ ఖాదీ ఆఫ్ న్యూ ఇండియా కొత్త నమూనాను ఏర్పాటు చేస్తున్నట్లు ఖాదీ, గ్రామీణ పరిశ్రమల శాఖ చైర్మన్ మనోజ్‌కుమార్ తెలిపారు. గురువారం యూసుఫ్‌గూడలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ (నిమ్స్‌మే) కేంద్ర శిక్షణా సంస్థ ప్రాంగణంలో కేవీఐఎస్ ఆధ్వర్యంలో ఖాదీ మహోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మనోజ్‌కుమార్ హాజరై మాట్లాడారు. ఎంఎస్ఎంఈ మంత్రిత్వశాఖ మార్గదర్శకత్వంలో కొత్త నమూనాతో పాటుగా వోకల్ ఫర్ లోకల్, ఆత్మనిర్భర్ భారత్ ప్రచారాన్ని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఖాదీ, గ్రామీణ పరిశ్రమలు ఉద్యమంలా మారి దేశవ్యాప్తంగా విస్తరిస్తున్నాయన్నారు. గ్రామోద్యోగ్ వికాస్ పథకం కింద నిరుద్యోగులకు వీల్‌పాటరీ, సెల్‌ఫోన్ రిపేర్ తదితర చేతి వృత్తులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామన్నారు. గత నాలుగేళ్లలో తెలంగాణ రాష్ట్రంలో 2,370మందికి శిక్షణ ఇచ్చామన్నారు. ఆయా వృత్తుల నైపుణ్యం పొందిన వారికి కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన సర్టిఫికెట్లతో పాటుగా 2,644మందికి కిట్స్ కూడా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. శిక్షణ పొందిన ఆయా సర్టిఫికెట్ల ద్వారా బ్యాంకు రుణాలు పొంది వ్యాపారాలు చేస్తూ ఉన్నతస్థితికి ఎదగాలని సూచించారు. సబ్సిడీ కింద రుణాలు మంజూరు చేయాలని ప్రధాని మోదీ ఆయా బ్యాంకుల ఉన్నతాధికారులను ఆదేశించారని మనోజ్‌కుమార్ తెలిపారు. పురుషులతో పాటు మహిళలు అధిక సంఖ్యలో వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శిక్షణ పూర్తి చేసుకున్నవారు తయారు చేసిన వస్తువులను ఆయన పరిశీలించి అభినందించారు. అనంతరం వారికి సర్టిఫికెట్లు, కిట్లు అందజేశారు. కార్యక్రమంలో నిమ్స్‌మే డైరెక్టర్ జనరల్ గ్లోరీ స్వరూప, కేవీఐసీ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రేపటి నుంచి హరిహర కళాభవన్‌లో మ్యాజిక్ షోలు

● పోరుష్ చంద్ర సర్కార్


సమావేశంలో మాట్లాడుతున్న పి.సి.సర్కార్

హరిహరకళాభవన్, జనవరి 2(ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ హరిహర కళాభవన్‌లో ఈనెల 4 నుంచి 19వ తేదీ వరకు ప్రతి శని, ఆదివారాల్లో మధ్యాహ్నం 2గంటలకు, రాత్రి 7గంటలకు రెండు మ్యాజిక్ షోలు నిర్వహిస్తున్నట్లు ప్రఖ్యాత మెజీషియన్ పోరుష్ చంద్ర సర్కార్ (పి.సి.సర్కార్) తెలిపారు. సికింద్రాబాద్ హరిహర కళాభవన్‌లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సంక్రాతి సెలవుల్లో ప్రత్యేక ప్రదర్శనలకు 10మంది కళాకారులతో వినోదాత్మక, సందేశాత్మక అంశాలతో ప్రదర్శనలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. పాఠశాల విద్యార్థులు తమ ఐడెంటిటీ కార్డుతో తగ్గింపు ధరలతో ప్రదర్శనలు తిలకించవచ్చునని తెలిపారు.


సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కంటోన్మెంట్ కాంగ్రెస్ శేణులు

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

మారేడుపల్లి, జనవరి 2(ఆంధ్రజ్యోతి): కంటోన్మెంట్ నియోజకవర్గంలోని జూబ్లీబస్టాండ్ నుంచి శామీర్‌పేట వరకు, ప్యారడైజ్ సర్కిల్ నుంచి మేడ్చల్ వరకు మెట్రోరైలు మార్గం పొడగింపునకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించడం పట్ల కాంగ్రెస్ పార్టీ శేణులు హర్షం వ్యక్తం చేశాయి. ఈ మేరకు గురువారం పికెట్ జేబీఎస్ చౌరస్తాలోని వీజేఆర్ విగ్రహం వద్ద సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ శేణులు క్షీరాభిషేకం చేశాయి. నాయకులు సాంసన్ రాజు, ముప్పిడి మధుకర్, రేపల్లె వెంకటేశ్వర్లు, సంకీ రవిందర్, సంతోష్ యాదవ్, రాజు, నరసింహ, ఆనంద్, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

సంపదలో కొంత సామాజిక సేవకు వినియోగించాలి



పిల్లలకు చిల్డ్రన్ స్టడీ టేబుల్స్ అందజేస్తున్న జీవన్‌లాల్, సామల వేణు తదితరులు

పద్మారావునగర్, జనవరి 2(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ సంపదలో కొంత సామాజిక సేవకు వినియోగించాలని ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ఇన్‌కంటాక్స్ కమిషన్ జీవన్‌లాల్ విదియ సూచించారు. బన్సీలాల్‌పేట డివిజన్ పద్మారావునగర్ పార్కులో గురువారం రాధే రాధే గ్రూపు ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం అర్హులైన వారికి చిల్డ్రన్ స్టడీ టేబుల్స్ అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మెజీషియన్ సామాల వేణుతో కలిసి జీవన్‌లాల్ విదియ హాజరయ్యారు. కార్యక్రమంలో ఆర్‌జే ఇన్స్పిరేషన్ హ్యాండ్స్ చైర్మన్ ఉమా కార్తీక్, యాంకర్ శిల్పిక లయన్స్ క్లబ్ ప్రతినిధులు డాక్టర్ బాలాజీ, మనోహర్‌రెడ్డి, వేలు కుమార్, సతీష్, రాంప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

షియా ముస్లింలకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ ఇవ్వాలి


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వెంకట్ రఘు

ఖైరతాబాద్, జనవరి2 (ఆంధ్రజ్యోతి): జనాభా దామాషా ప్రకారం ముస్లిం వర్గాల్లో రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో వెనకబడ్డ షియా ముస్లింలకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని రాష్ట్ర హైకోర్టు తీర్పునిచ్చిందని న్యాయవాది వెంకట రఘు మల్లేపల్లి తెలిపారు. గురువారం లక్డీకాపూల్‌లోని షియా సివిల్ కౌన్సిల్ ఫర్ సోషల్ జస్టిస్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వు వివరాలను వెల్లడించారు. ప్రభుత్వం షియా ముస్లింల నుంచి ఎమ్మెల్సీగా లక్షలాది మంది ప్రపోజ్ చేసిన వ్యక్తిని నామినేట్ చేయాలని గవర్నర్‌కు రికమండ్ చేయాలని కేసును మూసివేసిందని తెలిపారు. సమావేశంలో ఎమ్మెల్సీగా నామినేట్ అయిన మహమ్మద్ అలీ హైదర్, నిర్వాహక సంస్థ అధ్యక్షుడు ముస్తాక్ హుస్సేన్, ఉపాధ్యక్షుడు సయ్యద్ అస్గర్ అలీ ఖాన్ తదితరులు పాలొన్నారు.

విద్యుత్ సంస్థల్లో 50 శాతం డైరెక్టర్ పోస్టులు బీసీలకే ఇవ్వాలి

రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య


విద్యుత్ బీసీ ఉద్యోగుల రాష్ట్ర మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీ ఆర్.కృష్ణయ్య తదితరులు

బర్కత్‌పుర, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో విద్యుత్ సంస్థల్లో డైరెక్టర్ల నియామకాలలో 50 శాతం పోస్టులను బీసీ అధికారులచే భర్తీ చేయాలని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. విద్యుత్ సంస్థలలో 24 డైరెక్టర్ పోస్టులను భర్తీ చేయాలని, వాటిలో 12 పోస్టులను బీసీ అధికారులకే కేటాయించాలన్నారు. గురువారం కాచిగూడ అభినందన్ గ్రాండ్ హోటల్‌లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, తెలంగాణ విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కె.కుమారస్వామి, ముత్యం వెంకన్నగౌడ్‌ల ఆధ్వర్యంలో బీసీ విద్యుత్ ఉద్యోగుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ నెల 8న విశ్వేశ్వరయ్య భవన్‌లో నిర్వహిస్తున్న విద్యుత్ బీసీ ఉద్యోగుల రాష్ట్ర మహాసభ పోస్టర్‌ను ఆర్.కృష్ణయ్య ఆవిష్కరించి మాట్లాడారు. విద్యుత్ సంస్థల్లో సుమారు 24 వేల మంది ఉద్యోగులను ఆర్టిజన్లుగా కొనసాగిస్తున్నారని, వీరికి అర్హతల మేరకు ప్రభుత్వం తక్షణమే పదోన్నతులు కల్పించాలన్నారు. 2014 జూన్ 2 తర్వాత ఇచ్చిన పదోన్నతులను సమీక్షించి నష్టపోయిన బీసీ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలన్నారు. తెలంగాణ విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కె.కుమారస్వామి, ముత్యం వెంకన్నగౌడ్ మాట్లాడుతూ బీసీ విద్యుత్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకపోతే ఫిబ్రవరిలో నిరవధిక సమ్మె నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ నెల 8న నిర్వహిస్తున్న రాష్ట్ర మహాసభలో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, ఎంపీ ఆర్.కృష్ణయ్య ముఖ్యఅతిథులుగా హాజరవుతారని తెలిపారు. సమావేశంలో బీసీ ఉద్యోగుల సంఘం నాయకులు ప్రేమ్‌కుమార్, ఎం.అశోక్‌కుమార్, డాక్టర్ చంద్రుడు, బ్రహ్మేందర్‌రావు, యాదగిరి, రాజేందర్, సదానందం, శివాజీ, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

బీసీలపై బీఆర్ఎస్‌ది కపట ప్రేమ : టీపీసీసీ


గాంధీ భవన్‌లో మాట్లాడుతున్న గౌరి సతీష్

అఫ్జల్‌గంజ్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు బీసీలను పట్టించుకోని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇప్పుడు వారి పట్ల కపట ప్రేమ చూపిస్తున్నారని టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరి సతీష్ విమర్శించారు. గురువారం గాంధీ భవన్‌లో అయన మాట్లాడుతూ రెండుసార్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ స్థానికసంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు తగ్గించిందని ఆరోపించారు. మాజీ మంత్రి హరీష్‌రావు పోలీస్ వ్యవస్థను చిన్నచూపు చూసేలా మాట్లాడుతున్నారని, రాష్ట్రంలో శాంతిభద్రతలను బీహార్‌తో పోల్చడం సరికాదని పేర్కొన్నారు.

రేపు, ఎల్లుండి మహావీర్ ఇంటర్నేషనల్ అఫెక్స్ స్వర్ణోత్సవాలు


స్వర్ణోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న అఫెక్స్ సంస్థ ప్రతినిధులు

బర్కత్‌పుర, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): మహావీర్ ఇంటర్నేషనల్ అఫెక్స్ సంస్థ స్వర్ణోత్సవాలు ఈనెల 4, 5 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ చీఫ్ కన్వీనర్లు శీల్ జైన్, అజయ్ నహత, చైర్మన్ వినోద్ సంచేటి, వైస్ చైర్‌పర్సన్ అర్చన నహత, కన్వీనర్ సీమ షీల్‌కుమార్ జైన్ తెలిపారు. గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో స్వర్ణోత్సవ పోస్టర్‌ను వారు ఆవిష్కరించి మాట్లాడారు. శంషాబాద్‌లోని సిటాడెల్ కన్వెన్షన్‌లో జరగనున్న వేడుకలకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే సంజీవరెడ్డి హాజరవుతారని తెలిపారు. ఈ స్వర్ణోత్సవాల సందర్భంగా సంస్థ హైదరాబాద్ ఛాప్టర్ రజతోత్సవ వేడుకలను కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా 800 మంది ప్రతినిధులు ఈ వేడుకల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ రంగాలలో సేవలందిస్తున్న వారికి అవార్డులు ప్రదానం చేస్తున్నట్లు పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా 350 కేంద్రాలు 12వేల మంది సభ్యులు తమ సంస్థలో కొనసాగుతున్నారని తెలిపారు. విద్యా, ఆరోగ్యం, మహిళా శిశు సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ తమ సంస్థ లక్ష్యమని పేర్కొన్నారు.

నక్షత్రరాజు గీతా పరిచయం

చిక్కడపల్లి, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): మహాభారతంలోని పాత్రలు ఆధునిక కాలంలోనూ తటస్థపడతాయని డా. వేంకట నక్షత్రరాజు(అమెరికా) అన్నారు. వంశీ ఇంటర్నేషనల్(అమెరికా) ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం త్యాగరాయగానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో అమెరికాలో స్థిరపడ్డ డా. వేంకట నక్షత్రరాజు గీతా పరిచయ ప్రసంగం చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రముఖ సాహితీవేత్త డా. ఓలేటి పార్వతీశం మాట్లాడుతూ నక్షత్రరాజు అమెరికాలో తన వృత్తిలో ఉండి కూడా దేశ సంస్కృతిలో భాగం అయిన మహాభారతంలోని గీతను సామాజిక దృక్కోణంలో అర్థం చేసుకుని ప్రసంగాలు చేయడం విశేషం అన్నారు. వంశీ రామరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నక్షత్రరాజుకు ప్రవాస భారతీయ వంశీ గ్లోబల్ అవార్డ్‌ను బహూకరించారు.


వేంకట నక్షత్రరాజును సన్మానిస్తున్న ఓలేటి పార్వతీశం, రామరాజు

మేడ్చల్ రైల్వేస్టేషన్‌లో గుర్తుతెలియని వ్యక్తి మృతి



సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, జనవరి 2(ఆంధ్రజ్యోతి): గుర్తుతెలియని వ్యక్తి మేడ్చల్ రైల్వేస్టేషన్‌లో మృతిచెందాడు. సికింద్రాబాద్ రైల్వే హెడ్‌కానిస్టేబుల్ కోటేశ్వర్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్ రైల్వేస్టేషన్‌లో గుర్తుతెలియని(55) వ్యక్తి చనిపోయడనే సమాచారం అందుకున్న సికింద్రాబాద్ రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పరిశీలించి, అనారోగ్యంతో చనిపోయి ఉండవచ్చని రైల్వే పోలీసులు భావిస్తున్నారు. మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. మృతుడికి సంబంధించిన వారు ఎవరైనా ఉంటే సికింద్రాబాద్ రైల్వే పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు. కేసు దర్యాప్తులో ఉంది.

అక్రమ నిర్మాణాలపై కొరడా: డీసీ మోహన్‌రెడ్డి

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

మియాపూర్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): అనుమతికి మించి అక్రమ నిర్మాణాలు చేస్తున్న వారిపై నాలుగు రోజుల క్రితం 'అనుమతులకు మంచి అక్రమ నిర్మాణాలు' అనే శీర్షికతో ఆంధ్ర జ్యోతిలో కథనం ప్రచురితమైంది. దీనికి చందాన గర్ సర్కిల్ ఉపకమిషనర్ మోహన్‌రెడ్డి స్పందించారు. జీహెచ్‌ఎంసీ నిబంధనల ప్రకారం అనుమతులకు మంచి ఎవరైన అక్రమ నిర్మాణాలు చేపడితే ఖచ్చితంగా వాటిని గుర్తించి చర్యలు తీసుకుంటామని, ఇప్పటికే దీనిపై టౌన్‌ప్లానింగ్ ఏసీపీ నాగిరెడ్డికి తెలియజేయడం జరిగిందని తెలిపారు. దీనిపై స్పందించిన నాగిరెడ్డి మాట్లాడుతూ శుక్రవారం మియాపూర్‌తో పాటు చందానగర్ ప్రాంతంలో ఉన్న అక్రమ నిర్మాణాలపై నిర్మాణ దారులకు నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకుంటామని ఉన్నతాధికారులకు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే ఎంతటివారైన చర్యలు తప్పవన్నారు.

రోడ్ల మరమ్మతులకు రూ.75 లక్షల నిధులు మంజూరు

మియాపూర్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): మియాపూర్‌లోని గుంతల రోడ్లపై ఆంధ్రజ్యోతిలో వచ్చిన రోడ్ల పరిస్థితిపై మున్నాళ్ల ముచ్చటేనా అనే కథనానికి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ స్పందించారు. ఇప్పటికే డివిజన్ పరిధిలోని పలుకాలనీలోని గుంతల రోడ్లపై ప్రణాళికలు సిద్ధం చేసి అధికారులకు పంపించడం జరిగిందన్నారు. హెచ్‌ఎంటీ స్వర్ణపురి, ఎఎంనగర్, ప్రశాంత్‌నగర్‌తో పాటు పలు కాలనీల్లో రోడ్ల కోసం రూ.75 లక్షలు నిధులు మంజూరయ్యాయి. త్వరలోనే రోడ్ల మరమ్మతులు, నూతన రోడ్లు నిర్మించడం జరుగుతుందని తెలిపారు.

వైభవంగా ధనుర్మాస పూజలు


గోదాదేవి అమ్మవారికి గాజులతో విశేష అలంకరణ

భెల్‌కాలనీ, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): ధనుర్మాసం సందర్భంగా నెలరోజుల పాటు నిర్వహించే ధనుర్మాస తిరుప్పావై పూజలు భెల్ టౌన్‌షిప్‌లోని వేంకటేశ్వరస్వామి దేవాలయం, మురళీకృష్ణ ఆలయం, లక్ష్మీనరసింహస్వామి ఆలయం, ఎంఐజీ రామాలయంలో వైభవంగా జరుగుతున్నాయి. భెల్ ఎంఐజీ కాలనీలోని రామాలయంలో శ్రీగోదా శ్రీకృష్ణుల ఆరాధన, తిరుప్పావై తదితర విశేష పూజలను నిర్వహించారు. గోదాదేవి అమ్మవారికి గాజులతో అలంకరించి పూజలు చేశారు. గోదాదేవి ఆలయంలో అమ్మవారికి పంచామృతాభిషేకం, అర్చనలు, అభిషేకాలు జరుగుతున్నాయి.


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి, విశ్రాంత ఉద్యోగులు

సీనియర్ సిటిజన్స్‌కు అండగా ఉంటా: కార్పొరేటర్

భెల్‌కాలనీ, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): బీహెచ్‌ఈఎల్ పరిశ్రమ అభివృద్ధికి కృషి చేసిన ఉద్యోగుల సేవలు ఎన్నటికీ మరువలేనివని భారతీనగర్ డివిజన్ కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని ఎంఐజీకాలనీలోని సీనియర్ సిటిజన్స్ భవన్‌లో తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఆర్థికంగా వెనుకబడిన 241 మంది భెల్ రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్లను మంజూరు చేయించామని తెలిపారు. సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్‌కు ఎటువంటి సమస్య ఉన్న వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. భెల్ పరిశ్రమ పునాదులైన విశ్రాంత కార్మికుల కష్టం, కృషితోనే నేడు భెల్ ఉన్నతంగా ఎదిగిందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర బీఆర్‌ఎస్ నాయకుడు ఆదర్శ్‌రెడ్డి, బీహెచ్‌ఈఎల్ కార్మిక సంఘ నాయకులు రాజునాయక్, నాయుడు, వెంకట్‌రెడ్డి, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.



ఎన్నికైన యూనియన్ కమిటీలతో బాలింగ్ గౌతమ్‌గౌడ్

ఆటో గూడ్స్ డ్రైవర్స్ యూనియన్ కమిటీ ఎన్నిక

మియాపూర్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి ఆటో గూడ్స్ డ్రైవర్స్ యూనియన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. శేరిలింగంపల్లిలో ఉన్న ప్రతి ఆటో స్టాండ్‌కి నూతన అధ్యక్షులను ఎన్నుకున్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హఫీజ్‌పేట డివిజన్ బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు బాలింగ్ గౌతమ్‌గౌడ్ హాజరై నూతన కమిటీలకు శుభాకాంక్షలు తెలిపారు. అందరూ కలిసి కట్టుగా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, తమ సహాయసహకారాలు ఎప్పుడు ఉంటాయన్నారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు.


విజేతలకు బహుమతులు అందజేస్తున్న కొమిరిశెట్టి సాయిబాబా, రామస్వామియాదవ్

మన సంస్కృతిలో ముగ్గులకు ప్రత్యేక స్థానం

మియాపూర్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలే పండుగలని, సంక్రాంతి పండగలో ముగ్గులకు ప్రత్యేక స్థానం ఉందని కొమిరిశెట్టి సాయిబాబా అన్నారు. సంక్రాంతి పండగను పురస్కరించుకుని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం చందానగర్ వెంకటాద్రి కాలనీలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పెద్దసంఖ్యలో మహిళలు పాల్గొని ముగ్గులు వేశారు. న్యాయనిర్ణేతలు వరలక్ష్మీ, అనూష విజేతలను ఎంపిక చేశారు. మొదటి మూడు స్థానాల్లో నిలిచిన వారికి కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, ఫ్రెండ్స్‌వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ రామస్వామి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు ముగ్గుల విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

పండగలకు ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులు

- లింగంపల్లిలో అందుబాటులో లేని రిజర్వేషన్ కౌంటర్
- ఆన్‌లైన్‌లో టికెట్ బుకింగ్‌కు ఇబ్బందులు
- ప్రైవేటు ఏజెంట్లపైనే ఆధారపడుతున్న ప్రయాణికులు


లింగంపల్లిలోని ఆర్టీసీ బస్టాండ్


నిరుపయోగంగా ఉన్న రిజర్వేషన్ కేంద్రం

భెల్‌కాలనీ, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండుగ, ఇతర పర్వదినాలకు సొంతూళ్లకు వెళ్లేవారికి ఆర్టీసీ శుభావార్త. జనవరి 7 నుంచి 15 వరకు 6,432 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసింది. ఈ సారి మరో వెయ్యి బస్సులు, 557 సర్వీసులకు ముందస్తు రిజర్వేషన్ సౌకర్యాన్ని ఆర్టీసీ ప్రయాణికుల కోసం ప్రకటన విడుదల చేసింది. కానీ దూర ప్రయాణాలకు రిజర్వేషన్‌లు చేసుకునేందుకు కౌంటర్లను ఏర్పాటు చేయడంలో ఆర్టీసీ పూర్తిగా విఫలమైయింది. దాదాపు తొమ్మిది లక్షల మంది జనాభా.. వేలాది ప్రయాణికులు, ప్రతీరోజు వందలాది జిల్లా బస్సులు తిరిగే శేరిలింగంపల్లిలో ఆర్టీసీ రిజర్వేషన్ కౌంటర్ లేకపోవడంతో ప్రయాణికులు ప్రైవేటు ఏజెంట్లపైనే ఆధారపడాల్సివస్తోంది. ఆన్‌లైన్‌లో రిజర్వేషన్ సౌకర్యం ఉన్నప్పటికీ టికెట్ బుక్కింగ్‌కు పలువురు ఇబ్బంది పడుతున్నారు. గతంలో బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్, చందానగర్‌లో ఆర్టీసీ రిజర్వేషన్ కౌంటర్లు ఉండేవి. వాటిని మూసివేయడంతో నేరుగా రిజర్వేషన్లు చేసుకునేవారు పటాన్‌చెరు, కూకట్‌పల్లి వరకు వెళ్లాల్సివస్తోంది. ప్రతీరోజు లింగంపల్లి నుంచి తెలుగురాష్ట్రాలకు రెండు వందలకు పైగా ఆర్టీసీ బస్సులు తిరుగుతున్నాయి. పండగల సమయంలో అదనంగా మరో వెయ్యి బస్సులు అందుబాటులోకి తీసుకొస్తున్నప్పటికీ రిజర్వేషన్ కౌంటర్లను ఏర్పాటు చేయడంలో రోడ్డు రవాణా శాఖ పూర్తిగా విఫలమైయిందనే వాదన వినిపిస్తోంది. లింగంపల్లి, బీహెచ్‌ఈఎల్ ప్రధాన బస్టాండ్లలో రిజర్వేషన్ కౌంటర్లను ఏర్పాటు చేసే సౌకర్యం ఉన్నప్పటికీ ఆర్టీసీ వారు ఏర్పాటు చేయకపోవడంపై విమర్శలు వస్తున్నాయి. ఆదాయ మార్గాలపైనే దృష్టి సారిస్తున్న ఆర్టీసీ ప్రయాణికుల సౌకర్యాలకు సైతం పట్టించుకోవాలని పలువురు కోరుతున్నారు.

సదుపాయాల కల్పనలో ఆర్టీసీ విఫలం



ప్రయాణికులకు సదుపాయాలు కల్పించడంలో ఆర్టీసీ విఫలమైయింది. శివారు ప్రాంత ప్రజలు, ప్రయాణికులను విస్మరించి కేవలం ఆదాయ మార్గాలపైనే దృష్టి సారిస్తోంది. లింగంపల్లి నుంచి పుణ్యక్షేత్రాలు, ఇతర రాష్ట్రాలకు వెళ్లే ప్రయాణికుల సంఖ్య వేలల్లో ఉంటుంది. రిజర్వేషన్ కౌంటర్ లేకపోవడంతో పండగ వేళల్లో ప్రైవేటు ఏజెంట్లు టికెట్‌లను అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ప్రధాన ప్రాంతాల్లో రిజర్వేషన్ కౌంటర్‌ను ఏర్పాటు చేయాలి.

- రాజునాయక్, కార్మిక సంఘం నాయకుడు

ఆన్‌లైన్‌తో ఇబ్బందులు



ఆర్టీసీ రిజర్వేషన్ కౌంటర్ లేకపోవడంతో ప్రయాణికులు ఆన్‌లైన్‌తో ఇబ్బందులు పడుతున్నారు. పలుమార్లు టికెట్ ఖరారుకాక ముందే చార్జీలు కట్ అవుతున్నాయి. తిరిగి అకౌంట్‌లో మెల్లగా పడుతున్నాయి. వయోవృద్ధులు, మహిళలు ఆన్‌లైన్‌లో రిజర్వేషన్ చేసుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారు. బీహెచ్‌ఈఎల్‌లో ని రిజర్వేషన్ కౌంటర్‌ను తిరిగి తెరిచి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురావాలి.

- డేనియల్‌రాజ్, లింగంపల్లి నివాసి

సోలార్ విద్యుత్ ప్లాంట్లతో విద్యుత్ ఆదా

- ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ


సోలార్‌ప్లాంట్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

గచ్చిబౌలి, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): గేటెడ్ కమ్యూనిటీలు, అపార్ట్‌మెంట్స్‌లో సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకోవాలని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. గచ్చిబౌలి డివిజన్ నల్లగండ్లలోని హేమసాయి లేక్ టవర్స్ అపార్ట్‌మెంట్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసి 116 కిలోవాట్ రూఫ్ టాప్ సోలార్ పవర్ ప్లాంట్‌ని గురువారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి సహజసిద్ధమైన వనరులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, తరగిపోతున్న వనరుల తరుణంలో సౌర శక్తిని వాడుకొని సద్వినిగం చేసుకుంటూ భావితరాలకు ఆదర్శంగా నిలవాలన్నారు. 116 కిలోవాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేసిన మొట్టమొదటి అపార్ట్‌మెంట్ ఇదేకావడంతో సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్ బాగుండాలని కాలుష్యం నివారించాలనే ఉద్దేశంతో తీసుకున్న ఈ నిర్ణయం ఇతర గేటెడ్ కమ్యూనిటీలకు స్ఫూర్తిదాయకమన్నారు. తెలంగాణ ప్రభుత్వం పునరుత్పాదక శక్తికి సంబంధించిన ఏ కార్యక్రమం అయినా ప్రోత్సహించడానికి రాష్ట్రాన్ని గ్రీన్ ఎనర్జీలో నంబర్‌వన్ చేసే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామన్నారు. ప్రస్తుతం ప్రపంచమంతా ఎలక్ట్రిక్ వాహన రంగంవైపు పరుగులు పెడుతోందన్నారు. భవిష్యత్ అంతా ఎలక్ట్రిక్ వాహనాలదేనన్నారు. ప్రతి గేటెడ్ కమ్యూనిటీలు, అపార్ట్‌మెంట్‌లో ఎలక్ట్రిక్ వెహికిల్ చార్జింగ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో మంత్రిప్రగడ సత్యనారాయణ రావు, హేమసాయి లేక్‌వ్యూ టవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు హరీష్ దామరాజు, ఉపాధ్యక్షుడు అరవింద్‌రెడ్డి, సెక్రటరీ శ్రీనివాస్, ట్రెజరర్ రాజన్‌బాబు, జాయింట్ సెక్రటరీ పరిమల్ సహు, అడిషనల్ సెక్రటరీ ప్రతాప్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో కిలో కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. టమోట రూ.11, వంకాయ రూ.23, బెండకాయ రూ.35, పచ్చి మిర్చి రూ.45, బజ్జి మిర్చి రూ.23, కాకరకాయ రూ.35, బీరకాయ రూ.38, క్యాబేజీ రూ.13, బీన్స్ రూ.45, క్యారెట్ రూ.35, గోబి పువ్వు రూ.25, దొండకాయ రూ.45, చిక్కుడు కాయ రూ.40, గోరు చిక్కుడు రూ.28, బీట్ రూట్ రూ.35, క్యాప్సికం రూ.47, ఆలుగడ్డ రూ.26, కీర రూ.15, దోసకాయ రూ.23, సొరకాయ రూ.20, పొట్లకాయ రూ.18, కంద రూ.60, ఉల్లిపోరక రూ.45, ఉల్లిగడ్డ రూ.39, మామిడి కాయ రూ.15-20, అరటికాయ రూ.8-9, చామగడ్డ రూ.40, ముల్లంగి రూ.4-5, చిలగడ దుంప రూ.28, గుమ్మడికాయ రూ.30, నిమ్మకాయలు రూ.30-40, మునగ కాయలు రూ.10-12, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు పైనపేర్కొన్న ధరలు శుక్రవారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

చెరువుల లెక్కలు తేల్చేలా.. క్షేత్రస్థాయిలో సర్వే!

- ఈదులకుంట ఎఫ్‌టీఎల్, విస్తీర్ణం గుర్తింపు
- సర్వే ఆఫ్ ఇండియా సహకారంతో సర్వే


ఈదులకుంట వద్ద సర్వే చేస్తున్న అధికారులు

హైదరాబాద్ సిటీ, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): చెరువుల వాస్తవ లెక్కల వెలికితీతపై హైడ్రా దృష్టి సారించింది. శేరిలింగంపల్లి మండలం ఖానామెట్‌లో ఉన్న ఈదులకుంటను గురువారం సర్వే ఆఫ్ ఇండియా సహకారంతో సర్వే చేయించారు. ఖానామెట్-కూకట్‌పల్లి రెవెన్యూ గ్రామాల పరిధిలో ఉన్న చెరువు మాయమైందని స్థానికులు ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన హైడ్రా అధికారులు.. వివిధ విభాగాల వద్ద ఉన్న రికార్డులు, క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించారు. నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్‌ఆర్‌ఎస్‌సీ)కు చెందిన హై రెజల్యూషన్ మ్యాప్‌ల ఆధారంగా కుంట ఎంత విస్తీర్ణంలో ఉండేదనేది నిర్ణయించారు. టోపోమ్యాప్ ఆధారంగా క్షేత్రస్థాయి సర్వే చేసిన సర్వే ఆఫ్ ఇండియా అధికారులు, విలేజ్ మ్యాపుల ఆధారంగా అక్కడ చెరువు ఉండేదని నిర్ధారించారు. పూర్తి నీటి నిల్వ సామర్థ్యం (ఎఫ్‌టీఎల్), విస్తీర్ణం గుర్తించారు. ఫిర్యాదుల నేపథ్యంలో భూమి తమదంటోన్న ఓ రియల్ ఎస్టేట్ సంస్థ, ఇతర వ్యక్తులతోపాటు ఫిర్యాదు చేసిన స్థానికులను కొన్నాళ్ల క్రితం హైడ్రా కార్యాలయానికి పిలిపించి చర్చించారు. సైబర్ సిటీ వద్ద ఉన్న వంతెన నిర్మాణంతో గతంలో తుమ్మడికుంట-ఈదులకుంట మధ్య ఉన్న వరద కాలువ మూసుకుపోయి చెరువులోకి వరద నీరు రావడం లేదు. దీంతో మట్టి పోసి కబ్జా చేస్తున్నారని స్థానికులు కమిషనర్‌కు తెలిపారు. ఈ నేపథ్యంలో నెల క్రితం చెరువును సందర్శించిన కమిషనర్ రంగనాథ్ ఆక్రమణలు జరుగుతున్న తీరును గుర్తించి ఎఫ్‌టీఎల్, విస్తీర్ణం నిర్ధారణకు ఆదేశాలు జారీ చేశారు.

జీడిమెట్లలో కెమికల్ లారీ దగ్ధం


దగ్ధమైన లారీ

జీడిమెట్ల, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల పారిశ్రామికవాడలో బుధవారం రాత్రి జరిగిన లారీ దగ్ధం ఘటనలో కెమికల్ విషవాయువులు వెలువడి స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. లారీలో కెమికల్ డ్రమ్ములు తరలిస్తుండగా ప్రమాదవశాత్తు మంటలు అంటుకుని లారీ పూర్తిగా కాలిపోయింది. అంతేకాక వాణి కెమికల్ ఎదురు నిలిపిన వాటర్ ట్యాంకర్‌కు కూడా మంటలు అంటుకున్నాయి. జీడిమెట్ల ఫైర్ సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. నివాస ప్రాంతాల్లో ట్రాన్స్‌పోర్టులు నిర్వహించడం, కెమికల్ డ్రమ్ములు తరలించడంపై నిషేధించాలని స్థానికులు కోరారు. జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు


నూతన సంవత్సరం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి శుభాకాంక్షలు చెబుతున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్


బీసీ సంక్షేమ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెబుతున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్, నాయకులు


సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెబుతున్న సైబరాబాద్ బిల్డర్స్ అసోసియేషన్

వేం నరేందర్‌రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

హైదర్‌నగర్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సరం పురస్కరించుకుని సైబరాబాద్ బిల్డర్స్ అసోసియేసన్ ఆధ్వర్యంలో గురువారం ఈసీ మెంబర్స్, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షుడు ఉప్పలపాటి ఉదయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి అరవింద్, ఫణి, రామకోటేశ్వర రావు, కొడాలి రవికుమార్, సాంబశివరావు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెబుతున్న మాదాపూర్ డివిజన్ నాయకులు శ్రీనివాస్‌యాదవ్ తదితరులు


బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబాను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెబుతున్న నాయకులు


జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెబుతున్న కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి, తదితరులు

సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ నేతల పాదయాత్ర


పాదయాత్ర చేస్తున్న బండి రమేశ్, కాంగ్రెస్ కార్యకర్తలు

అల్లాపూర్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): స్థానిక సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కూకట్‌పల్లిలోని పలు ప్రాంతాల్లో గురువారం పాదయాత్ర నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో మొదట మూసాపేట చౌరస్తా నుంచి హౌసింగ్ బోర్డు రోడ్డు వరకు పాదయాత్ర చేయగా, జేఎన్‌టీయూ రోడ్డులో ట్రాఫిక్ సమస్య, రోడ్ల ఆక్రమణల కారణంగా ఉదయం సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ జాం, దోమల బెడద వంటి సమస్యలపై స్థానికులు ఫిర్యాదు చేశారు. ఆయా సమస్యలపై బండి రమేశ్ జీహెచ్‌ఎంసీ జెడ్‌సీ అపూర్వ చౌహాన్‌కు వినతి పత్రం సమర్పించారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్, బ్లాక్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షుడు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, మైనారిటీ, ఎస్సీ సెల్, బీసీ సెల్ నాయకులు పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపునకు చర్యలు తీసుకోవాలి'

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 2(ఆంధ్రజ్యోతి): నిత్యం రద్దీగా ఉండే రోడ్లను విస్తరించాలని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. గురువారం మూసాపేట్ నుంచి ఆంజనేయనగర్ చౌరస్తా వరకు స్థానిక నాయకులతో కలిసి ఆయన పాదయాత్ర చేశారు. ఉదయం, సాయంత్రం సమయంల్లో రద్దీని దృష్టిలో పెట్టుకొని రోడ్డు విస్తరణ చేయాలని జడ్సీ అపూర్వ్ చౌహాన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అలాగే కేపీహెచ్‌బీ, జేఎన్‌టీయూ రోడ్లలో ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు.


దుకాణంలోకి దూసుకెళ్లిన కారు

పేట్‌బషీరాబాద్‌లో కారు బీభత్సం

- మద్యం మత్తులో డ్రైవింగ్
- ఒకరికి గాయాలు

పేట్‌బషీరాబాద్, జనవరి 2(ఆంధ్రజ్యోతి): పేట్‌బషీరాబాద్ ప్రాంతంలో డ్రైవర్ మద్యం మత్తులో కారును నడిపి విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టిన సంఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దూలపల్లి నుంచి కొంపల్లి కమాన్ వైపు వస్తున్న కారులో నలుగురు వ్యక్తులు ప్రయాణిస్తున్నారు. 1వ తేదీ రాత్రి మద్యం మత్తులో ఉన్న కారు డ్రైవర్ శివాలయం వద్ద విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టాడు. దీంతో కారు అదుపు తప్పి దేవాలయం పక్కన ఉన్న పూజా సామగ్రి దుకాణంలోకి దూసుకెళ్లింది. దుకాణదారు భయపడి పక్కకు పరుగులు పెట్టగా కిందపడి కాళ్లకు స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు గమనించి కారులో ఉన్నవారిని పట్టుకొని పేట్‌బషీరాబాద్ పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.